క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

నకిరేకల్ : పద్మశాలీ సంఘం నకిరేకల్ పట్టణ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మూడుదుడ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా సాముల గౌరయ్య, చిట్టిప్రోలు శివలింగం, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి యాదగిరి, సహాయ కార్యదర్శిగా గడ్డం ఉపేందర్, కోశాధికారిగా అలువాల నరేందర్, కార్యవర్గ సభ్యులుగా మిర్యాల నర్సయ్య, ముశం శ్రవణ్‌కుమార్, రావిరాల నర్సింహ, పెండెం గణేశ్, సంగిశెట్టి తిరుమలేష్, పెండెం యాదగిరి, చిట్టిప్రోలు శ్రీరంగం, సుంకి యాదగిరి, ముడుదుడ్ల శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా చిక్కు చంద్రమౌళి వ్యవహరించారు.

కల్లుగీత సంఘం నేత మృతి

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 17వ వార్డుకు చెందిన కల్లు గీత సంఘం నాయకుడు అంతటి భిక్షమయ్య గౌడ్(75) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. భిక్షమయ్య మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా భిక్షమయ్య మృతదేహాన్ని స్థానిక కల్లు గీత సంఘం అధ్యక్షుడు కొండ జానయ్య గౌడ్ సందర్శించి నివాళులర్పించారు.

సీపీఎం కార్యదర్శుల నియామకం

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ టౌన్ సీపీఎం శాఖ కార్యదర్శులుగా కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నర్సింహ నియమితులయ్యారు. శుక్రవారం జరిగిన గట్టుప్పల్ పట్టణ మహాసభలో వీరిని ఏకగ్రీవంగా నియమిస్తూ శాఖ మహాసభ తీర్మానం చేసింది.

బీజేపీ పట్టణ అధ్యక్షుడికి సన్మానం



వెంకటేశాన్ని సన్మానిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన పద్మనగర్ కాలనీకి చెందిన మిర్యాల వెంకటేశంను పద్మశాలి సంఘం నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి, జెల్లా భిక్షం, రాపోలు సతీష్, శేఖర్, యోగానందం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సభ్యత్వం ప్రారంభం

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నకిరేకల్‌లో శనివారం మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు వేగవంతంగా నిర్వహిస్తామన్నారు.

అవగాహన సమావేశాలు

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ, రాంరెడ్డిపల్లి, దామెరభీమనపల్లి గ్రామాల్లో శనివారం ఉపాధి హామీ పనులపై అవగాహన సమావేశాలు నిర్వహించారు. టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రూ.350 వేతనం వచ్చేవిధంగా కూలీలు పనిచేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు నజీరా, లక్ష్మీ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరించాలని వినతి

కనగల్ : మండల పరిధిలోని దోరెపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 13న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాను సవరించాలని కోరుతూ శనివారం గ్రామ యువకులు ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని 8 వార్డుల్లో సమానంగా ఓటర్లను పొందుపరచాలని కోరారు. కార్యక్రమంలో దాసరి బాలరాజు, గిరి, నాగయ్య తదితరులున్నారు.

28న లోక్ అదాలత్

కనగల్ : జిల్లా కేంద్రంలోని కోర్టులో ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసులను తక్షణమే పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్యాస్ సిలిండర్ లీక్.. తప్పిన ప్రమాదం

నకిరేకల్ : గ్యాస్ సిలిండర్ లీక్ అయిన ఘటనలో ఓ ఇంట్లో ప్రమాదం తప్పింది. వివరాలు.. నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన చనగాని యాదయ్య మూడు రోజుల క్రితం నకిరేకల్‌లోని ఓ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నాడు. రెండు రోజుల క్రితం గ్యాస్ సిలిండర్‌ను ఏజెన్సీవారు ఇంటికి వచ్చి దిగుమతి చేసి వెళ్లారు. అనంతరం ఇంటి యాజమాని యాదయ్య గ్యాస్ వినియోగిస్తున్నాడు. శనివారం ఉదయం సిలిండర్ నుంచి గ్యాస్ లీకై న వాసన రావడం గమనించి పరిశీలించగా కింది భాగం నుంచి లీకేజీ అవుతున్నట్లు గుర్తించాడు. గ్యాస్ ఏజెన్సీ వారికి వెంటనే ఫోన్ ద్వారా సమాచారం అందించగా వారు వచ్చి ఆ సిలిండర్‌ను తీసుకెళ్లి మరో నిండు సిలిండర్ ఇచ్చారు.

వెరైటీ



పొద్దున్నే ఒక కప్పు చాయ్ కడుపులో పడితే ఆ అనుభూతే వేరు. చాయ్ అందరి జీవితాల్లో అలా ఓ భాగమైపోయింది. కొంతమంది రోజులో ఐదు నుంచి పది కప్పుల టీ తాగుతుంటారు. తేనీటి ప్రియుల అభిరుచి మేరకు టీ స్టాళ్లలో వివిధ రకాల చాయ్‌లు అందుబాటులోకి వచ్చాయి. సుగంధం ద్రవ్యాలతో చేసిన చాయ్‌లతో పాటు ఆయుర్వేదిక్ మూలికలతో చేసిన చాయ్‌లు కూడా అమ్ముతున్నారు.

కొత్త రుచులతో వెలుస్తున్న టీ స్టాల్స్

బెల్లం టీ, ఆయుర్వేదిక్ టీ పేర్లతో ఆకర్షిస్తున్న చాయ్ దుకాణాలు

కిటకిటలాడుతున్న 'జాగ్రీ అడ్డా'లు

సండే స్పెషల్

రామగిరి(నల్లగొండ)

నల్లగొండ పట్టణంలో టీ స్టాల్స్ విస్తరిస్తున్నాయి. అదేస్థాయిలో చాయ్‌కు ఆదరణ పెరుగుతోంది. పట్టణంలోని క్లాక్ టవర్, రామగిరి, దేవరకొండ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు ఇలా అన్ని మెయిన్ సెంటర్లలో కొత్త టీ స్టాల్స్ వెలిశాయి. కొందరు ప్రముఖ టీ కంపెనీల నుంచి ఫ్రాంచైజీ తీసుకొని స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇక్కడ ఒక్కో స్టాల్‌కు టీలో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఇలా చూస్తే టీ హౌస్, టీ టైం, బెల్లం టీ, తాటి బెల్లం టీ, ఆయుర్వేదిక్ టీ ఇలా కొత్త స్టాల్స్ పెట్టారు. కొత్తరకం రుచులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ టీ ప్రియులను ఆకర్షిస్తున్నాయి. ప్రత్యేక రుచులతో ఉన్న టీలను తాగేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

తాటి బెల్లం టీ : చక్కెరకి బదులుగా టీలో తాటి బెల్లం వినియోగిస్తున్నారు. అల్లం, మిరియాలు, ఇలాచి, లెమన్, తులసి, బాదం ఇలా పలు రకాలుగా తాటి బెల్లం టీ తయారు చేస్తారు.



ఆయుర్వేదిక్ టీ..

ఆయుర్వేదిక్ చాయ్‌లలో చాలా రకాలు ఉన్నాయి. నిర్వాహకులు తమిళనాడు నుంచి ఔషధ గుణాలు ఉన్న మూలికలతో వివిధ రకాల టీలను తయారు చేస్తారు. తులసి టీ. అశ్వగంధ టీ. అతి మధురం టీ. అరగంపుల్ టీ. బ్లాక్ తులసి టీ. మందారం టీ. నేలఉసిరి టీ. గులాబి టీ. ఉసిరి టీ. తంగేడు పువ్వు టీ. త్రిఫల టీ. శొంఠి టీ. సరస్వతీ టీ. యాలకుల టీ. దాల్చిన చెక్క టీ. దానిమ్మతొక్క టీ. కరక్కాయ టీ



ప్రయోజనాలు ఇవీ..

వివిధ రకాల ఆయుర్వేదిక్ టీ తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిర్వాహకులు చెబుతున్నారు. గ్యాస్ట్రిక్, జలుబు, దగ్గు, సైనస్, శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కొన్నింటితో కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. బరువు నియంత్రణ, మెదడు పనితీరు మెరుగు, రోగ నిరోధక శక్తి పెరగడం వంటి ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు. ఆయుర్వేదిక్ టీలతో మహిళల్లో హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుందని చెబుతున్నారు.



ఆయుర్వేదిక్ టీ మా ప్రత్యేకత



ఆరు నెలల క్రితం నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో టీ స్టాల్ ఏర్పాటు చేశాను. మూలికలతో తయారు చేసిన టీని తయారు చేస్తాము. తాటి బెల్లంతో పాటు వివిధ రకాల వన మూలికలతో టీ తయారు చేస్తాం. అతి మధురం టీ మా ప్రత్యేకత. -మధు, తాటి బెల్లం ఆయుర్వేదిక్ టీ స్టాల్ నిర్వాహకుడు.

ఆయుర్వేదిక్ టీ అంటే ఇష్టం



ఆయుర్వేదిక్ టీని స్వచ్ఛమైన మూలికలతో తయారు చేస్తారు. దీంట్లో ఔషధ గుణాలు ఎక్కువగా ఉంటాయి. కెఫిన్ ఉండదు యాంటి ఆక్సిడెంట్స్, విటమిన్లు ఉంటాయి. ప్రతి రోజు ఉదయం సాయంత్రం ఆయుర్వేదిక్ టీ తాగుతాను. -తేలుకుంట్ల శ్రీనివాస్

బెల్లం చాయ్‌కి డిమాండ్ బాగా ఉంది



బెల్లం చాయ్‌కి డిమాండ్ బాగా ఉంది. దేవరకొండ రోడ్డులో గత సంవత్సరం ఫ్రాంచైజీ ద్వారా టీ స్టాల్ ఏర్పాటు చేశాను. డిమాండ్ బాగా ఉండడంతో ఇటీవల రామగిరిలో మరొక ఫ్రాంచైజీ ద్వారా కొత్త టీ స్టాల్ ప్రారంభించాను. లాభాలు బాగానే ఉన్నాయి. స్వయం ఉపాధి పొందడానికి మంచి అవకాశం. -శివ. బెల్లం టీ స్టాల్ నిర్వాహకుడు

బెల్లం ఆరోగ్యానికి మంచిది



బెల్లంతో చేసిన టీని ప్రతి రోజు తాగుతాను. బెల్లంతో పాటు అల్లంతో టీ చేస్తారు. బెల్లంతో చేయడం వల్ల షుగర్ లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. -మురళి

అతిగా తాగవద్దు..



రోజూ టీ తీసుకోవడం మెదడు చురుగ్గా ఉంటుంది. టీలో యాంటి ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. అలసట రాకుండా చేస్తుంది. హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్‌ను నివారిస్తుంది. టీ అధికంగా తీసుకోవడం వల్ల అల్సర్, గ్యాస్, ఎసిడిటీ, నిద్రలేమి, రక్తహీనత, ఆకలి లేకపోవడం లాంటి ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. కల్తీ పదార్థాలతో చేసిన టీ సేవించడం వల్ల క్యాన్సర్ లాంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పరిశోధనలో తేలింది. -డాక్టర్ పి.విఠల్, జనరల్ ఫిజీషియన్

23న లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా

చిట్యాల: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ కోరారు. వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దంటూ చిట్యాలలో శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రుద్రరవం మహేష్, పాల నర్సింహ, జిట్ట రవి, నోముల పురుషోత్తం, పావురాల మల్లేశం, గుడిసె లక్ష్మీనారాయణ, కమ్మంపాటి నర్సింహ, గోపాల్, బొడ్డు బాబురావు, యల్లేష్, జిట్ట స్వామి, పాల నర్సింహ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

నల్లగొండ: కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ శనివారం కలెక్టర్ నారాయణరెడ్డికి జిల్లా పద్మశాలి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ, కర్నాటి యాదగిరి, రాపోలు సతీష్‌కుమార్, మిర్యా ల వెంకటేశం, రాపోలు దత్త గణేశ్‌లు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: జిల్లాలో చేనేత పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ శనివారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. పవర్ లూమ్ కార్మికులకు అంత్యోదయ కార్డులు, ఇవ్వాలని ఇళ్లు లేని పేద కార్మికులకు 120 గజాల స్థలం ఇచ్చి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. గంజి నాగరాజు, పసునూరి యోగానందం, గంజి భిక్షం, సూరపల్లి భద్రయ్య పాల్గొన్నారు.

నల్లగొండను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 36వ వార్డు రాఘవేంద్రకాలనీలో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమృత్ స్కీం కింద పట్టణంలోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు వేస్తున్నామని తెలిపారు. డ్రెయినేజీల నిర్మాణం చేపట్టి మురుగు సమస్య లేకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, మాజీ కౌన్సిలర్ బొజ్జ నాగరాజు, గంట్ల అనంతరెడ్డి, తిరుమల్‌రెడ్డి, రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

● శాంతి దినోత్సవం



నల్లగొండ పట్టణంలోని విపస్య పాఠశాలలో శనివారం అంతర్జాతీయ శాంతి దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పావురం ఆకారంలో కూర్చుని శాంతి నినాదాలు చేశారు. -రామగిరి(నల్లగొండ)

ఓర్వలేకనే నిరాధారమైన ఆరోపణలు

కేతేపల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్ విమర్శించారు. శనివారం కేతేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఒకే దఫాలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మాజీ ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, మాజీ ఎంపీటీసీ బొజ్జ సుందర్, ఎడ్ల ప్రవీణ్, నోముల రామకృష్ణ పాల్గొన్నారు.

పూడిక తీత పనులు ప్రారంభం

తిప్పర్తి : గడ్డి కొండారం సమీపంలో ఉన్న ఎల్-9 కాలువ పూడికతీత పనులను శనివారం మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ రైతులతో కలిసి ప్రారంభించారు. ఎల్ -9 కాలువ పూర్తిగా కంపచెట్లతో నిండి పూడిపోవడంతో ఈ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి దృష్టికి రైతులు తీసుకుపోయారు. మంత్రి స్పందించి పూడిక తీత పనులకు ఆదేశించారు. రైతులు చంద్రారెడ్డి, చెన్నపాక శ్యాం, సున్నం నాగరాజు, ఏ.సైదులు, వేణుగోపాల్‌రెడ్డి, కంచర్ల రమేష్‌రెడ్డి, బి.జానయ్య, పి.శివ పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న పూల రవీందర్

బీజేపీతోనే పేదరిక నిర్మూలన



సభ్యత్వాలు అందజేస్తున్న అశోక్‌గౌడ్

మునుగోడు: బీజేపీతోనే దేశంలో పేదరిక నిర్మూలన సాధ్యమని బీజేపీ జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్ గౌడ్ అన్నారు. శనివారం మునుగోడు మండలంలోని ఇప్పర్తి గ్రామంలో ఇంటింటికీ తిరిగి బీజేపీ సభ్యత్వాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేలా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. భవనం మధుసూదన్‌రెడ్డి, దళితమోర్చా జిల్లా అధికార ప్రతినిధి గాలయ్య, అనెమల్ల నాగరాజు, అడెపు వెంకన్న, పుల్కరం బాలకృష్ణ, పెద్ద కిరణ్ పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడి

నల్లగొండ టూటౌన్ : సేంద్రియ వ్యవసాయం చేయడం వల్ల రైతులకు ఖర్చులు తగ్గడంతోపాటు అధిక దిగుబడి వస్తుందని ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆర్గనైజర్ అక్కెనపల్లి కిరణ్ అన్నారు. శనివారం నల్లగొండ పట్టణం ఆర్జాలబావిలో నిర్వహించిన సేంద్రియ వ్యవసాయ సదస్సులో రైతులకు అవగాహన కల్పించారు. పంటను ఆశించే చీడపీడల నివారణ, వేరు తెగులు నివారణ పద్ధతుల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ నిపుణుడు రామానుజ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

రామగిరి(నల్లగొండ): పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్‌పీటీ మార్కెట్‌లోని పోపా కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోపా ప్రధాన కార్యదర్శి గూడ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి పున్నమి అంజయ్య, ఆనందపు ఆదినారాయణ, పాపని వెంకటేశ్వర్లు, మద్దూరి శ్రీహరి, జెలా పుల్లయ్య, రాపోలు వెంకటేశం(గురూజీ), భీమనపలి దుర్గయ్య, కర్నాటి సత్య, రమణ, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని నల్లగొండ పట్టణంలోని ఆయన విగ్రహానికి శనివారం పద్మశాలి సంఘం, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టబత్తుల సత్యనారాయణ, రాపోలు దత్త గణేశ్, జెల్లా భిక్షం, మిర్యాల సోమయ్య, చిట్టిపోలు వెంకటపతి, మిర్యాల యాదగిరి, కర్నాటి యాదగిరి, సతీష్‌కుమార్, మిర్యాల వెంకటేశం, గంజి మురళి, చీర పంకజ్‌యాదవ్, దుడుకు లక్ష్మీనారాయణ, వంగూరు నారాయణయాదవ్, గుండు వెంకటేశ్వర్లు, మేకల యాదయ్య, వీరమల్ల భాస్కర్, శ్రీనివాస్, సైదులు, రవీందర్ పాల్గొన్నారు.



చండూరు : కొండా లక్ష్మణ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

చండూరు : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం చండూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య, గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, కోడిగిరి బాబు, ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, ఉభయ ఆలయాల చైర్మన్ రావిరాల నగేష్, కౌన్సిలర్లు గుంటి వెంకటేశం, కోడి వెంకన్న, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాస్, రాపోలు సత్యనారాయణ, గంజి శ్రీనివాస్, చెరుపల్లి అంజయ్య, చిట్టిప్రోలు వెంకటేశం, తిరందాసు శ్రీనివాసులు, గంజి అశోక్, మనీ, శివ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువజన సంఘం సభ్యులు

చిట్యాల: మున్సిపాలిటీలోని పదో వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. కొండా లక్ష్మణ్ చిత్రపటానికి సంఘం అధ్యక్షుడు సిలివేరు పరమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఐలపురం నరేష్, కార్యదర్శి మద్ది మధు, ఉపాధ్యక్షుడు చింతపల్లి ప్రవీణ్, కోశాధికారి గూడ అఖిల్, సభ్యులు గుండ్లపల్లి వెంకన్న, బొడ్డుపల్లి శ్రీను, ఏరుకొండ వెంకటేష్ పాల్గొన్నారు.

పేరెంట్స్ సహకారంతోనే విద్యా వికాసం



మాట్లాడుతున్న ఎంఈఓ నాగయ్య

నకిరేకల్ : పేరెంట్స్ సహకారంతోనే విద్యా వికాసం జరుగుతుందని నకిరేకల్ ఎంఈఓ మేకల నాగయ్య అన్నారు. నకిరేకల్ మండలం తాటికల్ జెడ్పీ హైస్కూల్‌లో శనివారం జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు నిరంతరం తమ పిల్లలను పర్యవేక్షించడంతోపాటు తరచూ ఉపాధ్యాయులతో చదువు గురించి చర్చించాలన్నారు. సెల్‌ఫోన్ వినియోగం విషయంలో నియంత్రణ పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్, చంద్ర, మార్త రాములు, సాగర్ల సత్తయ్య, నర్ర వెంకట్‌రెడ్డి, కోటయ్య, నూకల జానయ్య, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

నల్లగొండ టౌన్ : రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మున్సిపల్ పార్కులో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు

నకిరేకల్ : పోషణమాసం సందర్భంగా నకిరేకల్ బాలికల జెడ్పీ హైస్కూల్‌లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై బాలికలకు అవగాహన కల్పించారు. బాలికలు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో ప్రాజెక్టు అధికారిణి అస్రఅంజుమ్ వివరించారు. ఈ సందర్భంగా 95 మంది బాలికలకు స్క్రీనింగ్ చేసి 85 మందికి హెచ్‌బీ పరీక్షలు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జీ.సునీత, మెడికల్ ఆఫీసర్ వైష్ణవి, ఏఎస్ఎం కౌసల్య, మాధురి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల: వెలిమినేడు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు వెలిమినేడు పీహెచ్‌సీ వైద్యాధికారి నర్సింహ ఆధ్వర్యంలో రక్తహీనత, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ఎలికట్టె, ఏ పూరు, బోయగుబ్బ, పిట్టంపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ లావణ్యకుమారి, సూపర్‌వైజర్‌లు రోజా, సునిత, అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

కనగల్ : రేగట్టే ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు పోషణ మాసం సందర్భంగా రక్తహీనత పరీక్షలు చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: ఎల్లలగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషక మాసోత్సవాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు, మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఏఎన్ఎం వసంత, అంగన్‌వాడీ టీచర్ నెల్లికంటి అన్నపూర్ణ, ఆశా కార్యకర్త జ్యోతి, ఆయా యాదమ్మ పాల్గొన్నారు.



చిట్యాల: వెలిమినేడులో కిశోర బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మర్రిగూడ : రాంరెడ్డిపల్లి, శివన్నగూడ గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్లు ముమ్మడి యశోద, శ్రీలత, పంచాయతీ కార్యదర్శి నజీరా, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు శారద, రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

నాంపల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీలో కిశోర బాలికలకు హెచ్‌బీ టెస్ట్‌లు నిర్వహించారు. వైద్యులు ఇశ్రాత్, ఎస్ఓ విజయ, సూపర్‌వైజర్లు విజయలక్ష్మీ, వసంత, ఏఎన్ఎం పుష్ప, ఆశాలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షానికి నేలకొరిగిన వరిచేలు

శాలిగౌరారం: మండలంలో శుక్రవారం రాత్రి బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మండలంలో 12.2 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా ఈదురు గాలుల ధాటికి కంకి దశలో ఉన్న వరిచేలు, కాయదశలో ఉన్న పత్తిచేలు నేలవాలాయి. దీంతో రైతులకు నష్టం వాటిల్లింది. అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లో పంటపొలాల మీదుగా వరద నీరు ప్రవహించడంతో వరి, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. ఈదురు గాలుల ధాటికి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గోడౌన్ పైకప్పు రేకులు ఎగిరిపోయాయి.

స్కూల్ బ్యాగులు అందజేత

చిట్యాల: మండలంలోని నేరడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలను శనివారం ఆ పాఠశాల ఆవరణలో ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. హెచ్ఎం వి.నాగరాజు, ఫౌండేషన్ సభ్యులు వీరమల్ల కార్తీక్, పెంటయ్య, మహేష్, మహేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బ్యాగులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు